

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8




# పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో, **మేజర్ న్యూస్:** రెండవవిడతగ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాలకు సంబంధించి సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధా రణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాంబర్ లో నిర్వహించడం జరిగింది. ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే పైన పేర్కొన్న 10 మండలాలలో ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను 2898 మంది ప్రీసైడింగ్ అధికారులు ,3334 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు అవసరం కాగా, ఇందుకు సంబంధించి ఆయా మండలాలవారిగా 2418బృందాలను ఏర్పాటు చేస్తూ ర్యాండమైజేషన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితోపాటు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ,నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు,ఎన్ ఐ సి అధికారి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు. అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,ఇతర అధికారులు ఈ ర్యాండమైజేషన్ పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికలకు పటిష్ట భద్రత

### విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### సోషల్ మీడియా పై పోలీస్ నజర్

### ప్రచారం ముగిశాక స్థానికేతరులు, ఓటరు కానివారు గ్రామాల్లో ఉండొద్దు

### జిల్లా ఎస్పీ నరసింహా



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** రెండో విడత ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ఓటర్లు కాని వారు స్థానికేతరులు ఎన్నికలు జరుగుతున్న గ్రామాలలో ఉండవద్దు అని జిల్లా ఎస్పీ నర్సింహా తెలిపారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు జరుగుతున్న పెనపహాడ్, చివ్వెంల, మునగాల, మోతే ,నడిగూడెం , అనంతగిరి, చిలుకూరు ,కోదాడ మండలాల్లో జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ఐదు అంచెల భద్రత నడుమ పటిష్టంగా ఎన్నికల బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ దశలో 1500 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తారు. ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలి ప్రలోభాలకు గురికావద్దు.ప్రచారం ముగిసిన (మిగతా వార్త 2వ పేజీలో)

## ఎన్నికల్లో బాధ్యతగా విధులు నిర్వహించాలి



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను భాద్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ సూచించారు. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు.కలెక్టరెట్ లోని (మిగతా వార్త 2వ పేజీలో)

## గ్రామాలు బాగుండాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలి




**సంస్థాన్ నారాయణపూర్, మేజర్ న్యూస్:** గ్రామాలు బాగుండాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ యం. హనుమంత రావు అన్నారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఓటరు అవగాహన,చైతన్య (స్వీప్ ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక గ్రామపంచాయతీ నుంచి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ వరకు ఓటరు అవగాహన ర్యాలీని విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం (మిగతా వార్త 2వ పేజీలో)

## వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్సైజ్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే విషయమై శుక్రవారం ఢిల్లీ నుండి జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదలు, పారిశ్రా మిక ప్రమాదాలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఈనెల22న మాక్ ఎక్సర్సైజు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇందుకుగాను ఈ మాక్ (మిగతా వార్త 2వ పేజీలో)

# రెండో విడత ఎన్నికలకు పటిష్ట భద్రత

## (మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఎవరైనా ప్రచారం చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. సోషల్ మీడియా నందు అసత్యాలు ప్రచారం చేయవద్దు, సోషల్ మీడియాపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది అని తెలిపారు. ఎన్నికల ఫలితాల తర్వాత విజయోత్సవ సభలకు ర్యాలీలకు అనుమతి లేదని సూచించారు.

**పోలీసు చర్యలు, సూచనలు..**

రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున గుంపులుగా చేరవొద్దు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి , అనగా 12-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లోఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు.పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ ,రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. వాతావరణ పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి గొడుగు లేదా టర్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు.బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు స్థానిక అధికారుల నుండి లిఖిత పూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి.బూత్ లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలి.పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 15 తేదీ ఉదయం 10:00 గంటలవరకుపూర్తిగా మూసి ఉంచవలెను. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వచేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుంది.ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డ్ మాత్రమే అనుమతించబడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకెళ్లడానికి అనుమతి లేదు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి.పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సంగెం వర్కట్ పల్లి గోకారం గ్రామాలలో శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ కాకుండా వేరే పార్టీని గెలిపిస్తే గ్రామాలలో అభివృద్ధి జరగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో పది సంవత్సరాలలో చేసింది ఏమీ లేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ల ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రైతు రుణమాఫీ కొత్త రేషన్ కార్డులు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతున్నాయని పథకా లు పొందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు ఈ పథకాలు గ్రామంలోని ప్రజలందరికీ అందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గుర్తులపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామాలలోని ఓటర్లను కోరారు మీ గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి నాకు బహుమతిగా ఇస్తే మీ గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 31న యాదగిరిగుట్టకు చాగంటి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ధార్మిక ఆధ్యాత్మిక ప్రవచనాలుచేసేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు జనవరి 31వ తేదీన యాదగిరి గుట్టకు రానున్నట్లు దేవస్థానం ఈవో వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు ఈవో చాగంటి కోటేశ్వర రావు ను కలిసి యాదగిరి గుట్టకు ఆహ్వానించారు. ధార్మిక వైదిక ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్టకు రావాలని ఈవో చాగంటిని కోరారు. ఈ మేరకు ఆయన 2026 జనవరి 31వ తేదీన వ్యాస పూర్ణిమ సందర్భంగా యాదగిరి గుట్టకు వచ్చేందుకు అంగీకారము తెలిపినట్లు అధికారులు ప్రకటిం చారు.యాదగిరి గుట్టలో ఆయన ధార్మిక వైదిక ప్రవచనములు చేయనున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న అంగిరెకుల గోవర్ధన్



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంగిరేకుల. గోవర్ధన్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకు పోతున్నారు శుక్రవారం గడప గడప తిరిగి ఉంరం. గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు. గోడకొండ్ల గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, ఊరే. లక్ష్మణ్, మాస. భాస్కర్, మద్దెల. కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రహీం , వివిధ మోర్చల నాయకులు , 14 మంది వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు , వందలాదిమంది మహిళలు తదితరులు ఉన్నారు. . ఆరో వార్డు అభ్యర్థి గ్యార. యాదయ్య ఇంటింటికి తిరిగి గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అదేవిధంగా విజయమూరు గ్రామంలో యావారం. యాద య్య కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## కమలాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు



**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండలం షాపల్లి గ్రామంలోశుక్రవారం ఉదయంషాపల్లి గ్రామంలో 10గంటలకు లక్ష్మీనరసింహస్వామి వారికి గరుత్మంతునికి పంచామృత అభిషేకం ఆలయ ప్రధాన పూజారి కారంపూడి లక్ష్మీ నరసింహ చార్యులు ఆధ్వర్యంలోనిర్వహించారు. ఇట్టి అభిషేకం అక్కినేని పెళ్లి లక్ష్మయ్య నాగమణి దంపతులచే నిర్వహించినారుఅభిషేక సమయంలో వివాహంకాని వారికి సంతానం లేని వారికి కుజదోషము గ్రహదోషం కలవారికి ఆర్థిక ఇబ్బందులు కలవారికి గరుడ ప్రసాదం ఉచితముగా ఇవ్వడం జరిగింది.

## గ్రామాలు బాగుండాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలి

### (మొదటి పేజీ తరువాయి)

విసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు శుక్రవారం ర్యాండమైజేషన్ జరిపించారు. రెండవ విడత ఎన్నికలు జరిగే పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు. జిల్లాలో రెండవ విడత లో మొత్తం 181 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, 1628 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 23 సర్పంచ్ లు, 166 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 158 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1462 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1901 ఓ.పీ.ఓలు 2429 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బాధ్యత గా విధులు నిర్వహించాలి

### (మొదటి పేజీ తరువాయి)

రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్‌ని ప్రజాస్వామ్యంలోభాగస్వామ్యం చేసేందుకే స్వీప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటు హక్కుప్రజాస్వామ్య పునాది. ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తమ ఓటును డబ్బు ,మద్యానికి, ఇతరత్ర ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీ గల , ఒక మంచి సర్పంచ్ కానీ వార్డు మెంబర్ ను కానీ ఎంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, స్థానిక తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్, ఎంపీఓ నరసింహారావు, ఏపీఎం శ్రీదేవి, సీసీలు విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్సైజ్

### (మొదటి పేజీ తరువాయి)

ఎక్సర్సైజ్ సందర్భంగా అవసరమైన సూచనలను, దిశా నిర్దేశాన్ని ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు తెలియజేశారు. అంతేకాక మాక్ ఎక్సర్సైజ్ అనంతరం మరోసారి సంబంధిత శాఖల అధికారుల తో సమన్వయ సదస్సును ఏర్పాటు చేసి వరదలు, పారిశ్రామిక ప్రమాదాల నివారణకై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా చేపట్టాల్సిన చర్యలపై పునఃప్రణాళిక రూపొందించాలని, ఈ సదస్సులో నిష్ణాతుల అభిప్రాయాలను, సూచనలను పరిగణలో తీసుకొని ప్రణాళిక రూపకల్పనపైదృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ , నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, ట్రాన్స్కో, పౌరసరఫరాలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ,ప్రజారోగ్యం, పంచాయతీరాజ్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో పాటు, అందరూ మున్సిపల్ కమిషనర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం లోని గ్యారకుంటపాలెం కన్నెకల్లు ధర్మపురం గోపాలపురం మాచనపల్లి కేశవపురం నారాయణపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోరుతూ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు అభ్యర్థులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**నేరడుగొమ్ము, మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి, పెద్దమునిగల్,వైజాగ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ పాలనలో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో,ప్రతి పల్లెలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి అధికారపార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకుంటే మీ గ్రామాలు అభివృద్ధిలో ముందుండే అవకాశం ఉంది కాబట్టి కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా ప్రజలను కోరారు.గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పరిపాలనలో సర్పంచులకు,ఇతర ప్రజాప్రతినిధులకు ఎలాంటి నిధులు లేక ఎక్కడి అభివృద్ధి అక్కడనే ఆగిపోయాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మీ



గ్రామాలు అభివృద్ధి చేసుకోవొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,మాజీ ఎంపీటీసీ లు కోతి యుగేందర్ రెడ్డి,గిరి యాదయ్య,మాజీ సర్పంచ్ జీవన్ భకత్,సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సీమంతం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురం అంగన్వాడి కేంద్రంలో 5 గురు గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భిణీ అని తెలియగానే ముందుగా రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేయించుకోవాలని,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు.తగినంత నిద్ర,వ్యాయామం సరైన టైంలో టీకాలు తీసుకోవడం, మానసిక ప్రశాంతతతో ఉండాలన్నారు.అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మికి ప్రతిరోజు హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు చింతమల్ల ప్రీతి , పట్టేటి అన్నమ్మ, ఆశా కార్యకర్త విజయ రాణి ,తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు సర్పంచ్ నేతగాని కృష్ణ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన నేతగాని కృష్ణ విజయం సాధించాడు. సమీప అభ్యర్థి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ నడింపల్లి శీను స్వామి సుమారు 200 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు కృష్ణయ్య విజయం సాధించడంతో కాంగ్రెస్ అభిమానులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

## ముమ్మరంగా తనిఖీలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు, ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమయం ముగిసినందున ఎవరు కూడా గుంపులుగా ఉండవద్దు 144 సెక్షన్ అమల్లో ఉన్నది ఎలాంటి వాటితో కూడా ఓటర్లను ప్రలోభ పెట్టవద్దని ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవా పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళం నడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్య సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనపు సేవ చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన 17,60,441/- ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

## సర్పంచ్ గా గెలుపొందిన ఎల్లారెడ్డి



**ఆత్మకూర్( యం), మేజర్ న్యూస్:**మండల పరిధిలోని మోదుగుంట గ్రామంలో రెబల్ గా పోటీ చేసి గెలుపొందిన సోలిపురం ఎల్లారెడ్డి నా గెలుపుకు సహకరించిన గ్రామప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చినందుకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

## సర్పంచ్‌గా గెలుపొందిన కొంగరి యాదగిరి



**ఆత్మకూర్ (యం), మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఖప్రాయపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థి కొంగరి యాదగిరి నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సేవచేయడానికి పదవి వరించిందని అన్నారు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్పంచ్ గా గెలుపొందిన సుదగాని కళావతి లింగయ్య



**ఆత్మకూర్ ( యం), మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రహీంఖాన్ పేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థి సుధగాని కళావతి లింగయ్య నన్ను గెలిపించిన గ్రామంలోని ఓటర్లకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని గ్రామంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## నరేష్ గౌడ్‌ను గెలిపించాలి



**అనంతగిరి మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని పాలవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్ శుక్రవారం పర్యటించారు.గ్రామం అభివృద్ధి కోసం యువకుడు విద్యావంతుడు మట్టపల్లి నరేష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గ్రామస్తులు గెలిపించాలని కోరారు.ఎన్నారై బెల్లంకొండ రవి సహకారంతో నరేష్ గౌడ్ ను గెలిపించుకుంటే గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గం కోదాడ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలు ఇప్పటికే గ్రామస్తులకు అందుతున్నాయని భవిష్యత్తులో ఇంకా పూర్తిస్థాయిలో మరిన్ని పథకాలను అందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే సాధ్యమవుతుందన్నారు.ప్రజలు గమనించి నరేష్ గౌడును గెలిపించుకోవాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**ఈనెల 14న జరిగే రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మాడుగుల పల్లి మండలం లోని ఇసుకబావిగూడెం తోపుచర్ల సిత్యాతండ బొమ్మకల్లు తదితర గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలకు సాధ్యం కానీ 420 అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేటిలో ముంచిందన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించేందుకు బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసిగెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలుపొందిన ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూర్ (యం), మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిపించినందుకు శుక్రవారం కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి గ్రామంలోని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు అంతేకాకుండా నా గెలుపుకు సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని గ్రామంలోని సమస్యలు సిసి రోడ్లు గాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కానీ కమ్యూనిటీ హాల్ లు కానీ ఏ సమస్య ఉన్న నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: భీమా అర్జున్ రెడ్డి




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఆస్పత్రి లో శుక్రవారం "విశ్వ మానవ ఆరోగ్య రక్షణ చట్టాలపై అవగాహన" దినోత్సవం సందర్భంగా భీమార్జున్ రెడ్డి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అక్షరాస్యత ఎంత అవసరమో "లీగల్ లిట్రసి" అనగా చట్టాలపై అవగాహన కూడా అంతే అవసరమని ఇది ఉంటేనే మనిషి ఆత్మగౌరం తోటి సమాజంలో తలెత్తుకొని అందరితో సమానంగా తమ హక్కులను కాపాడుకుంటూ, ఎవరివల్ల అన్యాయానికి గురికాకుండా బ్రతకగలుగుతారు. దీనికోసమే డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పనిచేస్తుందని మా సేవల్ని వినియోగించుకోగలరని తెలియ జేశారు.అదేవిధంగా ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఒక హక్కు గా మన భారత రాజ్యాంగం పీఠికలో ఉందని, దీనికి అనుగుణంగానే పల్లె దావకానలు, బస్తీ దవఖానాలు,సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పి.ఎచ్.సి. లు, ఏరియా హాస్పిటల్స్ జిల్లా ఆస్పత్రులు ఏర్పాటు చేసి డాక్టర్స్ ద్వారా నర్సుల ద్వారా ఏఎన్ఎం ల ద్వారా ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలందరికి ఆరోగ్యాన్ని 24 గంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. చివరగా డాక్టర్ తిరుపతిరావు జిల్లా మాస్ మీడియాఅధికారి మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,గర్భవిచ్చితి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, సి.ఒ.టి.పి.చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని డాక్టర్లు, సిబ్బంది,నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దంత ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన శిబిరం



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి అధ్యక్షతన దంత ఆరోగ్య అవగాహన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దంతాల పరిరక్షణ ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించేందుకు డెంటల్ డాక్టర్ శిరీష ప్రత్యేకంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష విద్యార్థులతో మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పళ్లను ఎలా సంరక్షించుకోవాలి,ఏ కారణాల వల్ల పళ్లు దెబ్బతింటాయి,దంత క్రిమి ఎలా ఏర్పడుతుంది, ప్రతిరోజూ ఉదయం రాత్రి తప్పనిసరిగా బ్రష్ చేయడం ఎందుకు అవసరం వంటి అంశాలను వివరించారు.ప్రొజెక్టర్ సాయంతో పళ్లు దెబ్బతిన్నప్పుడు ఎలా కనిపిస్తాయి,వాటి వల్ల కలిగే సమస్యలు,వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా చూపించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకోవడం అత్యంత ముఖ్యమని,ముఖ్యంగా దంత ఆరోగ్యం భవిష్యత్తు శారీరక ఆరోగ్యానికి బలమైన పునాది వంటిదని పేర్కొన్నారు. పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అగ్నిస్,సిస్టర్ గీత,సిబ్బంది నసీం బాను,గంగదారి శ్రావణ్ కుమార్,అంకం రాము,భవాని,సుధా రాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులు నేరుగా లోన్




**చండూరు, మేజర్ న్యూస్:** చండూరు సహకార కేంద్ర బ్యాంక్ సహకార కేంద్ర బ్యాంక్ నందు వాణిజ్య వాహనాల రుణముల మంజూరీలో భాగంగా గుండ్ల శంకర్, పసునూరు దరఖాస్తుదారులకు జెసిబి రుణము 30 లక్షలు మంజూరు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు డైరెక్టర్, ఎఫ్ ఎస్ సి ఎస్ చండూరు చైర్మన్ శ్రీమతి కోడి సుష్మ , కౌన్సిలర్ కోడి వెంకన్న, బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా బ్యాంకు డైరెక్టర్ కోడి సుష్మ మాట్లాడుతూ బ్యాంకుయందు వాణిజ్య వాహనాల నిమిత్తము వివిధ రకాల వాహ నాలు అనగా ట్రక్కులు , లారీలు, జెసిబి లు, కార్లు, బస్సులు మరియు అన్ని రకాలైన వాహనాలకు వ్యవసాయ భూమిని ఒక ఎకరం నుండి మూడు ఎకరాల వరకు బ్యాంకు నందు తన కా ఉంచుకొని అతి తక్కువ వడ్డీ రేటుకు ఆరు నెలలకు ఒకసారి చొప్పున వాయిదా తో రుణము మంజూరు చేయుచున్నారని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాఘవాపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలి



బీబీనగర్,మేజర్,న్యూస్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండారు శంకర్ గౌడ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన జరగనున్న గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండారు శంకరయ్యగౌడ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ హయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి పనులు చేపట్టారని ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో మాజీ యాదగిరి గుట్ట ట్రస్టు బోర్డు సభ్యురాలు గుంటిమీది భాగ్యమ్మ దయాకర్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిషోర్ గౌడ్,నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అశోక్,సుర్వి బస్వరాజు గౌడ్,శివగోని రంగయ్య, ఒంగరి రమేష్,బండారి ఆనంద్ గౌడ్,బండారి రాఘవేంద్ర గౌడ్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అంబటి పరిశరాం, జిల్లా నాయకులు కుతాడి సురేష్,హరీష్,వెంకటేష్, మనోహర్, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుంది



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు శుక్రవారం గామ సర్పంచిగా ఏశమల్ల నిరంజన్ ఎన్నికైన సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను సైతం అమలు చేశామని స్పష్టం చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత సబ్సిడీ గ్యాస్ వంటి అనేక పథకాలు ప్రజల సంక్షేమం కోసమే ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీని వాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, నేరెళ్ల మధు గౌడ్, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, ధర్మానాయక్, వెంకట్ రెడ్డి,గొల్ల వెంకన్న, రమణ, జానయ్య, సతీష్, గొల్ల సతీష్, పేరం నరేష్, నాగ రాజు, మధు, శ్రీను, అనిల్, సైదిరెడ్డి, లింగయ్య, రవి, భూషణ్, పాల్గొన్నారు

## నల్లపాటి ప్రమీలను గెలిపించాలి



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ని టీవీ రిమోట్ గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం ప్రజలను కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నల్లపాటి శ్రీనివాస్, ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం, వసతుల మెరుగు దల, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టే చర్యలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ అభ్యర్థికి తమ మద్దతు తెలపాలని గ్రామ ప్రజలని కోరారు. భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామం లోని ప్రతి ఓటు అభివృద్ధికి బలమై విజయం గ్రామానికి కొత్త మార్పులకు నాంది కావాలని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రచారం లో ఉప్పుల జానకి రెడ్డి, బంగారపు సత్యం, గిరి, మండవ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందిగామ వీరబాబుకు మద్దతుగా ఎనిమిదవ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించడం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. కాగా 8వ వార్డులో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చికూరి అంజయ్య, శాసనాల నాగ సైదయ్య, యంగల్ రెడ్డి రామచంద్రారెడ్డి, అంబల్ల నరేష్, బెల్లంకొండ గురవయ్యగౌడ్, షేకు బందేల్లి, చీకురి మల్లికార్జున్, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, చికూరి గోవిందరావు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటిసి గాలి రవికుమార్ ప్రచారం



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్ :** గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి మద్దతుగా గుర్రంపోడ్ మాజీ జెడ్పీటిసి గాలి రవికుమార్ ప్రచారంలో పాల్గొన్నాడు. ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి కి ఈనెల 17వ తారీకు జరగబోయే ఎలక్షన్ లో ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే మీ ఊరికి ఎక్కువ నిధులు తేవడం జరుగుతుంది. మీ ఊరు మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాడు. ఈ ప్రచార కార్యక్రమంలో గుర్రంపోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మరెడ్డి యాదగిరిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి లక్ష్మారెడ్డి, వార్డ్ మెంబర్లు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొంపల్లి గ్రామంలో అభివృద్ధి విజయం

### వెదిరె బ్రదర్స్ ప్యానెల్‌కు ప్రజల బ్రహ్మరథం
### కొంపల్లి సర్పంచ్ గా జీడిమడ్ల నిర్మల దశరథ
### ఉప సర్పంచ్ గా వెదిరె విజయేందర్ రెడ్డి

**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావం చూపిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి సోదరులు వెదిరే శ్రీనివాస్ రెడ్డి,వెదిరే విజేందర్ రెడ్డి బ్రదర్స్ సేవలకే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కొంపల్లి ప్రజలు పట్టం కట్టారు. గత కాలంగా గ్రామంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, పారదర్శక పాలనకు గ్రామస్తులు గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వెదిరే బ్రదర్స్ ప్యానెల్ కు బ్రహ్మరథం పట్టారు.వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసానికి ప్రతిరూపంగానే సర్పంచ్ ఎన్నికల్లో వెదిరే ప్యానెల్‌కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.గ్రామ సర్పంచ్‌గా జీడిమడ్ల నిర్మల దశరథకు, ఉప సర్పంచ్‌గా వెదిరే విజయేందర్ రెడ్డికి, వార్డు సభ్యులకు ప్రజల అఖండ మద్దతు పలికారు.అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, ప్రజలతో అందుబాటులో ఉండే తత్వం, గ్రామ సమస్యలను నేరుగా పరిష్కరించే శైలి ఈ లక్షణాలన్నీ వెదిరే బ్రదర్స్ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న అంశాలుగా నిలిచాయి. గ్రామంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలకు, శానిటేషన్, తాగునీటి సమస్యల పరిష్కారానికి వెదిరే బ్రదర్స్ ముందుండి పనిచేసిన తీరు ప్రజల్లో మంచి పేరు తెచ్చి పెట్టాయి.యువ నాయకులుగా గ్రామంలో సేవలందిస్తున్న వెదిరే మేఘారెడ్డి,వెదిరే శ్రీనివాస్ రెడ్డి,వెదిరే విజయేందర్ రెడ్డిలు గ్రామ యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్య, ఆరోగ్యం, నీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రజలతో కలిసి నిలబడి పనిచేస్తూ సంపాదించుకున్న మంచి పేరు ఈ ఎన్నికల్లో వెదిరే బ్రదర్స్ కలిసొచ్చయానీ గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా వారికి మద్దతు పలికారు.గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు ముందుకు వచ్చి తమ మద్దతు ప్రకటించడం, వెదిరే ప్యానెల్‌ను గెలిపించేందుకు గట్టిగా కట్టుబడి పనిచేయడం గ్రామంలోని ఐక్యతను చూపిస్తోందనీ గ్రామస్తులు



తెలుపుతున్నారు.ఇంటింటా తిరిగి ఆశీస్సులు అందుకోవడంమహిళలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో ముందుకు రావడం పాత అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ప్రజలు స్వయంగా ప్రచారం చేయడంఇవి అన్ని వెదిరే ప్యానెల్‌కు విశేష ఆదరణ లభించినట్టు చెబుతున్నాయి.ప్రజలకు హామీ అభివృద్ధి మా ఏకైక అజెండాతో వెళ్తామని శుక్రవారం వారు తెలిపారు.గ్రామంలోని ప్రతి సమస్యను ప్రాధాన్యంగా తీసుకుంటామనికొత్త రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెడతామని హామీ ఇచ్చారు.గ్రామంలోని పాఠశా లలు, అంగన్‌వాడీల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయ కార్యక్రమాలు బలోపేతం చేస్తామన్నారు.వెదిరే ప్యానెల్ కు విజయ ఢంకా మోగించండతో కొంపల్లి గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలపడం, తమ ఆధారాన్ని బలంగా ప్రకటించడం గ్రామంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ పట్ల నిబద్ధత,విశ్వాసం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.కొంపల్లి గ్రామం మరింత అభివృద్ధి పథంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలోధృడంగా ముందుకుసాగేందుకు ప్రజలతోబాటుగా వెదిరే ప్యానెల్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.ఏది ఏమైనా వెదిరే బ్రదర్స్ ప్యానెల్ గెలుపుకు,అభివృద్ధికి అడ్డుపడిన వర్గానికి చెంప చెళ్లుమనిపించిన గ్రామస్తులు తీర్పు, చరిత్రలోకిఎక్కిందని గ్రామస్తులు మాట్లాడుకోవడంచర్చనీయాంశంగా మారింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి: ఎమ్మెల్యే బాలునాయక్



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గ్రామపంచాయతీ ఎలక్షన్లో భాగంగా ప్రచార నిమిత్తం పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులికంటి సుధాకర్ ని గెలిపించాలని కోరారు.మీ అందరికీ నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు.మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా నేనున్నానని అన్నారు.లేడీస్ పర్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య,సర్పంచ్ అభ్యర్థి పులికంటి సుధాకర్,వార్డ్ సభ్యులు,ముక్కమల్ల శ్రీనయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీకి వ్యతిరేకం కమ్యూనిజం




**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** సంపన్న వర్గాల దోపిడీకివ్యతిరేకంగా కమ్యూనిజం ఆవిర్భవించిందని దానితోనే దోపిడీ అంతమవుతుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ సభ్యత్వ నమోదు,ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గ శ్రమ దోపిడీని కమ్యూనిజం ఎప్పుడు వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానం కూడా సామాన్య ప్రజలను దోచుకోవడమే అన్నారు.దేశంలో కమ్యూనిజం ఆవిర్భవించి వంద వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకో వాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ భారీ బహిరంగ సభ జనవరి18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి,మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ,జడ వెంకన్న,జక్కుల రమేష్, యల్లావుల ఉమా,చక్రాల స్టాలిన్ పాల్గొన్నారు.

## కన్నెగుండ్ల ఆంజనేయులు సేవలు మరువలేనివి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండల పరిధిలోసర్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కన్నెగుండ్ల ఆంజనేయులు ఆత్మకు శాంతి కలగాలని గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వారం బస్ స్టాండ్ సెంటర్ లో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సామల వెంకటరెడ్డి మాట్లాడుతూ కన్నెగుండ్ల ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కోసం అధినేత సేవలు చేశారని గుర్తు చేశారు కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి కార్యకర్తలకు అండగా ఉన్న మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహిళా మైల కళావతి సీతయ్య మాజీ ఉపసర్పంచి సోమిరెడ్డి రామిరెడ్డి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ బారెడ్డిశ్రీనివాస్ రెడ్డి సాముల కోటిరెడ్డి దొంత గాని మట్టపల్లి పెండెం కోటేశ్వరరావు గ్రామ అధ్యక్షులు కర్నాటి సత్యనారాయణ రెడ్డి ఒగ్గు అబ్బు రాములు తేల అంజయ్య బుద్ధ గోపయ్య భీమపంగు శ్రీనివాసు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి మండలంలోని నూతన సర్పంచులు వీరే

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి, మండలంలోని సర్పంచుల వివరాలు: నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్( కాంగ్రెస్), ఎల్లారెడ్డిగూడెం - ఎల్లెందుల కిట్టు( కాంగ్రెస్), చెరువుగట్టు - నేతకాని కృష్ణయ్య ( కాంగ్రెస్), బ్రాహ్మణ వెల్లంల - చిరుమర్తి ధర్మయ్య ( కాంగ్రెస్), అమ్మనబోలు - కొంపెల్లి సైదులు ( కాంగ్రెస్), జక్కలి పరమేష్ - ఔరవాణి( కాంగ్రెస్), చిన్న తుమ్మలగూడెం -బాత్క మణెమ్మ ( కాంగ్రెస్), చిప్పలపల్లి - బండ అంజి రెడ్డి( కాంగ్రెస్ ), గోపలాయపల్లి - మచ్చ జయసుధ ( కాంగ్రెస్), జువ్వి గూడెం - చింత అనిల్ కుమార్( కాంగ్రెస్), మాధవ ఏడవల్లి - కందగట్ల యాదిరెడ్డి ( కాంగ్రెస్), నెమ్మాని - కర్నాటి వెంకన్న( కాంగ్రెస్), షాపల్లి - ఏర్పుల మంజుల ( కాంగ్రెస్), తిరుమలగిరి- బోడ సత్యనారాయణ( కాంగ్రెస్), ఏనుగుల దొరి - రేగట్టే రజిత ( కాంగ్రెస్), దాసరి గూడెం - ఉప్పల వెంకటరెడ్డి ( కాంగ్రెస్), అక్కినపల్లి - చీర బోయిన నవ్య ( కాంగ్రెస్ రెబల్), మాండ్ర - దొండ రమేష్( కాంగ్రెస్ రెబల్ ), తొండలవాయి - చింత ప్రత్యూష ( కాంగ్రెస్ రెబల్ ), బాజకుంట- పల్ల గొర్ల నాగరాజ్ ( ఇండిపెండెంట్ ), పల్లెపాడు - సంగిశెట్టి రమణ ( సిపిఐ ), బెండలపాడు - ఒంగోలు పార్వతమ్మ ( బి ఆర్ ఎస్ ), కొండపాకన గూడెం - దాసరి మల్లేష్( బి ఆర్ ఎస్ ), నక్కలపల్లి - చిన్నెటి సత్తయ్య ( బి ఆర్ ఎస్ ), పోతినేనిపల్లి - ప్రజ్ఞ పురం ఉమా ( బి ఆర్ ఎస్ ), షేరు బావి గూడెం - బత్తుల అనంతరెడ్డి ( బి ఆర్ ఎస్ ), ఏపీ. లింగోటం - పనస సరోజ ( బి ఆర్ ఎస్ ), చిన్న నారాయణపురం - మెరుగు అనిత ( కాంగ్రెస్), చౌడంపల్లి- గంట స్వాతి ( విఆర్ఎస్ ) ఈ గ్రామాల సర్పంచులు నూతనంగా ఎన్నికయ్యారు.

## 15 పంచాయతీలకు ఉపసర్పంచ్‌ల ఎన్నిక



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలంలో ఉప సర్పంచ్ ల ఎన్నిక ప్రక్రియ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జరిగింది. మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామ పంచాయతీలలో ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు. బండ్లపల్లి లో ప్రభాకర్, చింతలకుంట తండా లో సోడ ప్రవీణ్, జలాల్పురం లో కొమ్ము సోమయ్య, కన్నా రెడ్డి కుంట తండాలో భూక్య నరేష్, కోక్య నాయక్ తండలో సుధాకర్, కోట్య నాయక్ తండలో దరావత్ కిషన్, మామిడాలలో వట్టే స్వరూప,మర్రికుంట తండలో బానోతు సంధ్య, మొండి చింత తండాలో జె.శిరీష్, రాఘవపురంలో జి. మంజుల, రాజా నాయక్ తండలో మాలోతు మోహన్, సిద్ధి సముద్రం లో ధరావత్ బాలు, తాటిపాముల లో బోనాసి ఎల్లమ్మ, తొండలో గొలుసుల వెంకన్న, వెలిశాలలో ఆలకుంట్ల వెంకటమ్మ లను ఎన్నుకున్నారు. గుండెపురి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడిందని అధికారులు తెలిపారు.

## నూతన సర్పంచులకు సన్మానం

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నార్కట్ పల్లి మండలంలోని కొండపాకగూడెం సర్పంచ్‌గా విజయం సాధించిన దాసరి మల్లేష్ యాదవ్, చౌడంపల్లి గంట స్వాతి వెంకట్ రెడ్డి,మరియు నూతన పాలకవర్గ సభ్యులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధి పనుల్లో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, వార్డు మెంబర్లు కన్నెబోయిన మల్లేష్ యాదవ్, కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్, సతీష్, నాయకులు మేక దశరథ రెడ్డి, భీష్మ చారి, జీడిమడ్ల యాదిరెడ్డి, ఎండి జానీ, నరసింహ చారి, జాకీర్, ఫెరోజ్, దాసరి సత్తయ్య పాల్గొన్నారు.



# సిపిఎం బలపరిచిన ధైద జానకమ్మను గెలిపించాలి



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాలు బలపరిచిన త్రిపురారం గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థి ధైద జానకమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం త్రిపురారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి ధైద జానకమ్మ ను గెలిపించాలని రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం మహిళ, ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో పనిచేసే సిపిఎం బలపరిచిన జానకమ్మను సర్పంచిగా ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డబ్బులు,మద్యం కులం మతం ప్రాంతం వివిధ ప్రలోభాలతో వచ్చే అభ్యర్థులను ఓడించాలని కోరారు. ఇప్పటికీ గ్రామం లో పారిశుద్ధ్యం మంచినీళ్లు మురికి కాలువలు,సిమెంటు రోడ్డు,ఇండ్లు ఇండ్ల స్థలాలు లాంటి సమస్యలు ఉన్నాయని దీనితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వీటికి పరిష్కారం రావాలంటే జానకమ్మ ను గెలిపించాలని కోరారు. సిపిఎం మరియు ప్రజా సంఘాల బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కేరళ తరహా పంచాయతీ పాలన అందించడానికి ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడానికి ముందుంటారని అన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నాయని కాబట్టి ప్రజలు విజ్ఞతతో ఓటు వేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ,సర్పంచ్ అభ్యర్థి ధైద జానకమ్మ,సిపిఎం త్రిపురారం మండల కార్యదర్శి ధైద శ్రీను మండల నాయకులు కొప్పు వెంకన్న,గోగుల ఇద్దయ్య, చందన పోయిన రామచంద్రు,అన్నపాక వెంకన్న,ఎస్ కె జానీ,వల్లపు వెంకన్న,అవిరేండ్ల మధు,ధైద వెంకన్న,వీరారెడ్డి,ఉషా జ్యోతి, రోహిణి పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన మరియానికేతన్ విద్యార్థులు



**చండూర్, మేజర్ న్యూస్:** స్థానిక చండూరు మండల కేంద్రంలోని మరియా నికేతన్ డిస్పాచ్( 11 )లెవెన్ క్రికెట్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన మా మరియానికేతన్ విద్యార్థులు ఈ సందర్భంగా మరియానికేతన్ సంస్థ అధినేత సిస్టర్ లూసి రోజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఆటల పోటీల్లో పాల్గొని ముమ్ముందు ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకుఅభినందనీయమని. క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ పద్మ లత, ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన, సిస్టర్ తెరిస్సా సిస్టర్ సింధు, సిస్టర్ ఆరోగ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు పాలకూరి గణేష్, ఉపాధ్యాయులు బోడ లింగస్వామి, సిద్ధి నాగరాజు పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా సర్పంచ్ అభ్యర్థుల ముమ్మర ప్రచారం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ఈ నెల 17వ తేదీన జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలో 11 గ్రామపంచాయతీలు ఉండగా అందులో అంజలిపురం గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గోలి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 10 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు ఆయా గ్రామాలలో గెలుపే ధ్యేయంగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తమను ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తామని ప్రజలకు చెబుతున్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసేందుకు పోలింగ్‌కు ముందే వివిధ రూపాల్లో ప్రసన్నం చేసుకుంటున్నారు. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీ కాంగ్రెస్, టిఆర్ఎస్ కు సవాల్ గా మారాయి. ఆయా గ్రామాల్లో అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ఎన్నికల ప్రచారం పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బీ

## ఘనంగా కాలభైరవ స్వామి జయంతి వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్: యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామ పరిధిలో గల శ్రీ బోధనంద స్వామి ఆశ్రమంలో కొలువై ఉన్న శ్రీ మహా కాలభైరవ స్వామి జయంతి వేడుకలుశుక్రవారం ఆశ్రమ పీఠాధిపతి శ్రీ బోధనంద గిరి స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలభైరవ స్వామి వారికి శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదం పంపిణీచేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివ చ్చారు. వీరికి ఆశ్రమ ట్రస్టు తరపున బోధనంద గిరి స్వామీజీ ఆశ్రమం తరఫున భక్తులకు తగిన వసతి భోజనం ఏర్పాటు చేశారు. కాలభైరవ స్వామి జయంతి ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ బోధనందగిరి స్వామీజీ మాట్లాడుతూ ఈ పీఠంలో కొలువై ఉన్న శ్రీ మహా కాలభైరవ స్వామి వారు ఎంతో మహిమాన్వితం గల దైవమని అన్నారు. కాలభైరవ స్వామి వారిని నిష్టతో కొలిచిన వారికి అన్ని కోరికలు తీరి విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి తరలివచ్చిన పలువురు భక్తులకు వారి సందేహాలు నివృత్తి చేసి వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులతో బోధానందగిరి ఆశ్రమం శ్రీ మహా కాలభైరవ స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్అభ్యర్థి సుర్విసరళ మురళీధర్‌రెడ్డి ఎన్నిక ప్రచారం ముమ్మరం చేశారు. శుక్రవారం గ్రామాల్లోని ప్రతి మహిళను అప్యాయంగా పలకరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిస్కరిస్తాఅని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంజలిపురం గ్రామానికి చెందిన స్వతంత్ర గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గోలి శ్రీనివాస్ తో పాటు మంది వార్డు 8 మంది వార్డు సభ్యులను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ సర్పంచుల గెలుపు కోసం ప్రచారం



హాలియా, మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని, గ్రామపంచాయతీ సర్పంచుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా అనుముల మండలంలో,పాలెం - జిల్లా హరిబాబు,చింతగూడెం - కూరాకుల సోమరాజు, రామడుగు - మందడి సుధాకర్ రెడ్డి,పులిమామిడి - మాలేఅరుణ సత్యనారాయణ రెడ్డి గార్ల గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కోసం గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అభ్యర్థించారు.

## ప్రజల కోసం పోరాడే నాయకుడినే ఎంచుకోండి



**చింతపల్లి,మేజర్ న్యూస్:** నాయకుల కోసం ప్రజలతో పోరాడే వ్యక్తి అసలు నాయకుడు కాదు అని కురుమ పెల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రవి శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కురుమ పెల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ, ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ ప్రజల హక్కులు, అభివృద్ధి, సమస్యలు ముఖ్యమని భావించి వాటి కోసం ధైర్యంగా నిలబడే నాయ కుడే నిజమైన ప్రజానాయకుడు. అలాంటి నాయకుడు తన పదవి కోసం కాదు, ప్రజల కోసం పోరాడతాడు. ఓటు వేయడానికి ముందే ఆలోచించండి-మీకు నిజంగా "వోటు కోసం నోటు" అవసరమా? మీరు ఎన్నుకునే నాయకుడు 5 సంవత్సరాలు సేవ చేస్తాడు. కానీ మీరు రూ.500, రూ.1000, రూ.2000, రూ.5000 ఒక నిమిషంలోనా, ఒక రోజులోనా, గరిష్టంగా 4%-%5 రోజుల్లోనే ఖర్చైపోతాయి. ఓటుకు డబ్బులు ఇచ్చేవారిని కాదు-డబ్బులు ఇవ్వకుండానే నిజాయితీగా ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న నాయకుడినే ఎందుకు ఎంచుకోకూడదు? ఇలాంటి వ్యక్తినే ఎన్నుకోవడం గ్రామానికి, సమాజానికి, భవిష్యత్తుకు మేలు చేస్తుంది. స్వార్థం, లాభం కోసం ప్రజలను వాడుకునే వ్యక్తిని ఎన్నుకుంటే, నష్టం ప్రజలకే జరుగుతుంది. ప్రజల కోసం నిజంగా నిలబడే నాయకుడిని మాత్రమే ఎంచుకోండి అనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రవిశంకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నెంబర్లు ఉన్నారు.

# కెసిఆర్ పాలనలోనే గ్రామీణపల్లెల అభివృద్ధి



**మునగాల, మేజర్ న్యూస్ :** పది సంవత్సరాల కెసిఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో గణనీయమైన అభివృద్ధి సాధించి గ్రామ స్వరాజ్యం వెల్లివిరిసిందని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిందని, గ్రామీణపల్లెలు, తాండాలు గూడెలు మొదలు మహానగరాల వరకు అన్ని రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టించిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ దంపతులతో పాటు, పార్టీమండల నాయకులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల సందర్భంగా 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజల్ని నమ్మించి మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సారధ్యంలోని రేవంత్ ప్రభుత్వం నేటి వరకు ఏఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిందని, గ్రామీణ పల్లెల్లో గత రెండు సంవత్సరాలుగా పరిపాలన స్తంభించి పల్లెల్లో అభివృద్ధి పడకేసిందని, కనీసం డ్రైనేజీ గుంటల్లో, మురుకు కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడు లేక ,వీధిలైట్లు పారిశుద్ధ్య చర్యలు మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన లేక పల్లె జనం అల్లాడుతున్నారని, నాటి పదేండ్ల పాలనలో కెసిఆర్ తండాలను సైతం గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది, ప్రతి చిన్న గ్రామపంచాయతీ నుండి మేజర్ గ్రామపంచాయతీల వరకు ఇంటింటికి చెత్త బుట్టలు పంచి, వీధుల్లో చెత్తాచెదారం ఇతర వ్యర్థాలను ఎత్తేందుకు ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ అందించి, నిరంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడుతూ పల్లెల్ని పరిశుభ్రంగా ఉంచారని, ప్రతి వీధిలో వీధిలైట్లు నిరంతరం మురుగునీటి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ప్రతి గ్రామానికి వన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాగణం ఏర్పాటు, క్లస్టర్ల వారీగా రైతుల కోసం రైతు వేదికల ఏర్పాటు, పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవంలో చెట్లు నాటడం, గ్రామంలోని రోడ్లన్నీ సీసీ రోడ్డు గా మార్చడం, డ్రైనేజీ కాలువల నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీరు పంపిణీ, మిషన్ కాకతీయ పథకంతో చెరువుల్లో మట్టి తొలగించి చెరువు నీటిసామర్థ్యం పెంచడం, ఇలా అనేక సంక్షేమ పథకాలతో గ్రామ స్వరాజ్యం దిశగా పల్లెలు అభివృద్ధి దిశలో ముందుకుసాగుతూ దేశస్థాయిలో ఎన్నో విశిష్టమైన అవార్డులు అందుకొని దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా మన బాపు కెసిఆర్ పరిపాలన ఉన్నదని, కావున ప్రజలందరూ మరొకసారి నాటికేసిఆర్ ప్రజారంజక పరిపాలనకు మద్దతు తెలుపుతూ, ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మరియు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని వారు ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కంది బండ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్ పి రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## భారీ విజయం సాధించిన సంతోష్ యాదవ్..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామపంచాయతీ మునుగోడు ఎమ్మెల్యే ఉప ఎన్నికలను తలపించింది. సర్పంచ్ ఇద్దరూ అభ్యర్థులు సర్పంచ్ నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల ప్రచారం పోటపోటీగా నడిపించారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగి స్థానిక పోరులో సై అన్నారు సంతోష్ యాదవ్. కొన్ని సంవత్సరాలుగా సంతోష్ యాదవ్ గ్రామానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు వల్లంల సంతోష్ యాదవ్ కు 1488 ఓట్లతో భారీ విక్టరీని అందించారు. గెలిచిన అనంతరం సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంముత్యాలమ్మ తల్లి ఆశీర్వాదంతో విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఆదర్శ గ్రామపంచాయతీగా ఎరగండ్లపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దుతానని సంతోష్ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని సర్పంచ్ సంతోష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శివన్నగూడ సర్పంచ్‌గా రాపోలు యాదగిరి..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని శివన్నగూడ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా శ్రీ నీలకంఠ రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి భారీ విజయాన్ని అందుకున్నారు. పోటాపోటీన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో శివన్నగూడ పోలింగ్ బూత్ వద్ద తీవ్ర ఉత్కంఠ రేపింది. అనంతరం యాదగిరి మాట్లాడుతూ మును గోడు నియోజకవర్గంలోని ఆదర్శ వంతమైన గ్రామాభివృద్ధి చేస్తానని సంద ర్భంగా మాట్లాడారు. గెలిపించినం దుకు గ్రామ ప్రజలకు రాపోలు యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ప్రచారం



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్: మిర్యాలగూడ నియోజకవర్గంలో అడవిదేవులపల్లి మండలం పలు గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముమ్మారంగా ఇంటింటి ప్రచారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అడవిదేవులపల్లి ,జీల కర్ర కుంట తండా, , బంగారు కుంట తండా,బాలేంపల్లి చిట్యాల, గౌణ్య తండాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిల కేటాయించిన గుర్తులపై ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని వారు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ సర్పంచ్ గా బండమీది యాదయ్య



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చల్మెడ గ్రామం సిపిఐ సర్పంచ్ గా బండమీది యాదయ్య, బిఆర్ ఎస్ పార్టీ ఉప సర్పంచిగా అవిశెట్టి మల్లేశం ఘన విజయం సాధించారు .గురు వారం జరిగిన గ్రామ పంచా యతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ సిపిఐ పొత్తులో భాగంగా సర్పంచ్ అభ్యర్థి సిపిఐ బండమీది యా దయ్య, ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీకిచెందిన అవిశెట్టిమల్లేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ సర్పంచ్ స్థానం గెలవడంతో, బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీల ఐకమత్యం, గ్రామ ప్రజల విజ యమన్నారు. గ్రామ ఉపసర్పంచ్ గా అవిశెట్టి మల్లేష్ ఎన్నిక కావడంతో సిపిఐ , బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యాట్రిక్ విజయం సాధించిన కోడాల వెంకట్ రెడ్డి..!



మర్రిగూడ, మేజర్ న్యూస్: మండలంలోని రాజపేటతండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా కోడాల వెంకట్ రెడ్డి హ్యాట్రిక్ రికార్డు సాధించారు. సర్పంచ్ స్థానానికి నలుగురు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించగా రాజపేటతండా ప్రజలు సామాజిక కార్యకర్త అయినా కోడాల వెంకటరెడ్డికి జై కొట్టారు. కరోనా నాటి నుండి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలకు కూరగాయల పంపిణీ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ప్రజలకు చేదోడువాడుగా ఉన్నారు. ఆపద వచ్చిందంటే చాలు తక్షణమే స్పందిస్తారు. నలుగురు సర్పంచ్ అభ్యర్థుల నడుమ జరిగిన ఈ పోరులో వెంకట్ రెడ్డికి 319 ఓటు వేసి గ్రామ ప్రజలు భారీ విక్టరీని అందించారు. అనంతరం నూతన సర్పంచ్ మాట్లాడుతూ రాజుపేటతండ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఇంతటి విక్టరీని అందించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విజయంసాధించిన వీరమల్ల శిరీష



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సర్పంచ్ స్థానానికి ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం ఎన్నికల ఫలితాల్లో 607 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మర్రిగూడ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, అనుచరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వలపల్లి సర్పంచ్ గా పగిడిమర్రి కవిత ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కల్వలపల్లి గ్రామం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పగిడిమర్రి కవిత నరసింహ చారి గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పై 169 ఓట్ల మెజార్టీ తో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రజాసేవలను సమన్వయిస్తూ పనిచేసే నాయకత్వం అవసరమని భావించిన గ్రామస్తులు కవిత నరసింహ చారి గారిని ఘనంగా స్వాగతించారు.గ్రామంలో ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పలు సమ స్యలను ప్రాధాన్యంగా తీసుకుంటామని పేర్కొన్నారు.గ్రామ రహదారుల విస్తరణ, మరమ్మతులు, తాగునీటి సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపిస్తామ న్నారు.డ్రైనేజీ వ్యవస్థలో ఆధునికీకరణ,విద్యా సంస్థల అభివృద్ధి, అంగన్‌వాడీ సౌకర్యాల పెంపు,మహిళల కోసం స్వయం ఉపాధి అవకాశాల విస్తరించు తామ న్నారు.ప్రజల అభివృద్ధి కోసం పనిచేయడం తమ ఏకైక లక్ష్య మని కవిత నర సింహ చారి స్పష్టం చేశారు. పారదర్శక పాలన, అందుబాటులో ఉండే నాయ కత్వంతో కల్వలపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

# నల్లగొండ జిల్లా ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఆశీర్వదించండి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** నా చివరి శ్వాస ఉన్నంత వరకు నల్లగొండ జిల్లా ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటానని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం మాడుగులపల్లి మండలంలో రెండో విడతలో జరగ నున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలనికోరుతూ చేపట్టినఎన్నికల ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాడుగులపల్లిమండల కేంద్రంలో మంత్రి రోడ్‌షో నిర్వహించి ప్రజలతో కలిసి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఆరూరి నరేష్ ను ఆదరించి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషించే సర్పంచులుగా అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సైదులు, మండల కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నరసింహ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రామ్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## 18 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు వీరే

### పెద్ద కాపర్తిలో కాటం , వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి





**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఎక్కువగా విజయం సాధించారు. 18 గ్రామ పంచాయతీ స్థానాలు గ్రామాల వారీగా వెలిమినేడు సర్పంచ్ గా బొంతల చంద్రారెడ్డి( సి పి ఎం), ఏపూర్ గ్రామ సర్పంచిగా పాలెం మహేష్ (బిఆర్ఎస్), ఆరెగూడెం లో నగ్గింపల్లి శ్యాంసుందర్, (రెబల్ కాంగ్రెస్) బొంగోనిచెరువు కట్ట ఆశయ్యా (కాంగ్రెస్), బోయగుబ్బ రేగులగడ్డ స్వామి (బి ఆర్ ఎస్), చిన్న కాపర్తి ఆవుల సుందరయ్య (కాంగ్రెస్), నేరడ మిరియాల వెంకటేష్ (కాంగ్రెస్), పెద్ద కాపర్తి, కాటం వెంకటేశం (కాంగ్రెస్), పెరపెల్లి రూపాని సోనియా, (బి ఆర్ ఎస్) పిట్టపల్లి అందె రాములు (కాంగ్రెస్) , సుంకనపల్లి ఆవుల సునీత (కాంగ్రెస్) తాళ్ల వెల్లంల జోగు సురేష్(కాంగ్రెస్) ఉరుమడ్ల సాగర్ల భాను శ్రీ (కాంగ్రెస్), వణిపాకల కొంరెడ్డి మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్), వేంబాయ్ గుణగంటి అలివేలు , (బి ఆర్ ఎస్) వట్టిమర్తి మేడి శ్రీలత (కాంగ్రెస్) అభ్యర్థులు విజయం సాధించారు వీరికి ప్రెసిడెంట్ ఆఫీసర్స్ చేతుల మీదగా నియామక పత్రాలను అందజేశారు.

## యేషబోయిన రాములు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రానికి చెందిన యేష బోయిన రాములు అకాల మరణంతో శుక్రవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అంద జేశారు. ఆయన వెంట మర్రి శ్రీను, జనగ బిక్షం, పర్వ తాలు, గ్రామస్తులు తదితర ులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**గుండాల, మేజర్ న్యూస్:**



గుండాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం గుండాల మండలంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటించి మాట్లాడుతూ గుండాల మండల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని మండలంలో రహదారులు సాగునీరు విద్యుత్ విద్య వైద్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప గత పది సంవత్సరాలు ఉన్న ఎమ్మెల్యే ఆ ప్రభుత్వం ఏం చేసినా పనులు లేవని అన్నారు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మౌలిక వసతులు తీర్చాలంటే అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని నేను ఈ ప్రాంత అభివృద్ధి కోసం గుండాల మండలాన్ని దత్తత తీసుకొని అన్ని రకాల అభివృద్ధి చేస్తానని అన్నారు సీతారాంపురం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు ప్రారంభిస్తామని రామారం నుండి మా సాని పల్లి సీతారాంపురం వెలమజాల మీదుగా గురుజి బాయ్ వరకు వరకు వీటి రోడ్ పనులు ప్రారంభిస్తామని అన్నారు గ్రామాలలో ఉన్న సమస్య గోదావరి జలాలు గోదావరి జలాలు నవాబుపేట రిజర్వాయర్ ద్వారా ప్రతి గ్రామానికి సాగునీరు అందించి కుంటలు చెరువులు నింపి ఈ మండల సమస్యలు తీరుస్తారని అన్నారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపిస్తే ఈ ప్రాంతం అధిక అభివృద్ధి చెందుతుందని టిఆర్ఎస్ పార్టీ సర్పంచులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి జరగదని ఆ గ్రామం లో ఉన్న సర్పంచ్ ఏం అభివృద్ధి చేస్తారని అన్నారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం అని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ఉచిత సన్న బియ్యం ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళా సంఘాలను బలోపేతం చేసి అవసరమైన అన్ని నిధులు అందిస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని అన్నారు గుండాల మండలంలో గురుజు బాయ్ సర్పంచ్ గా వలల రమేష్ వెల్మజాల పచ్చి గల రజిత యాదిగిరి కుమ్మాయిపల్లి నారాయణస్వామి సీతారాంపురం కాళీ పద్మ వెంకన్న మరిపడిగా గూడ కుమార్ మసన్ పల్లి ఎలిపెద్ది అనురాధ రామ్ దయాకర్ రెడ్డి రామారం మచ్చ నాగిరెడ్డి బ్రాహ్మణపల్లి ఉట్ల బిక్షం సుద్దాల బడక వెంకన్న అనం తా రం కుమ్మరి కుంట్ల స్వామి వీరిని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముందల విమల వెంకటేశ్వర్లు డిసిసిబి మాజీ డైరెక్టర్ అండం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్ మాజీ జెడ్పిటిసి గోల్కొండ యాదగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసిన సర్పంచులు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడుస్తున్నప్పటికీ ఎక్కడా అభివృద్ధి చెందిన దాఖలు లేవని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన దొంగ హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ ఎల్లప్పుడూ మొదటి స్థానంలో ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సర్పంచ్ గోద దాటి సతీష్ కావ్య, సపవట్ తండ సర్పంచ్ వనజ, లచ్చిరం నాయక్, రుప్లాతండా సర్పంచ్ ధరావత్ బిక్షం, ఉపసర్పంచ్ బానోత్ జానమ్మ, దుబ్బ తండా సర్పంచ్ జాటోత్ సత్యవతి, అనంత రెడ్డి, వీర్ల రామచంద్ర రెడ్డి, రాజు, రాకేష్, శివ, సాయి, నాగిరెడ్డి, నరేందర్, లక్ష్మణ్, రాజేష్, కిరణ్, గోద దాటి మహేష్, శ్రీవాణి, నాగు నాయక్, కమలమ్మ, అంజలి, సరోజ, రాజు, ప్రసాద్, కృష్ణ, జానమ్మ, సైదులు, నవీన్, లచ్చు, మహేష్, నరసింహ, అనిత, సురేష్ కుమార్, హుస్సేన్, శ్రీనివాస్ ,క్రాంతి, రవీందర్, శంకర్, నగేష్, నరసింహ, భానుచందర్, శశికళ, ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్యశిబిరం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండలంలోని దండు మల్కాపురం గ్రామ జడ్పి, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు దివిస్ లాబోరేటరీస్ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ జయంత్ కుమార్, శివ పర్యవేక్షణలో వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోటేశ్వరరావు ఉపాధ్యాయులు భవన, రామిరెడ్డి, వైద్య సిబ్బంది దివిస్ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కావటి ధనలక్ష్మి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నర్సాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కావటి ధనలక్ష్మి లింగస్వామి యాదవ్ ప్రచారంలో తన దైన శైలిలో దూసుకుపోతున్నారు శుక్రవారం గడప గడప తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు ఒకసారి అవకాశంఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగాసేవచేస్తారని తెలిపారునర్సాపురం గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రెండో విడత ఎన్నికల్లో నియమ నిబంధనలు పాటించాలి

## ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రెండవ విడత ఎన్నికలు భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలంలో జరిగే ఎన్నికల సందర్భంగా. ఈ నెల 14 వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం మధ్యాహ్నం 1వ గంట వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## కూరెళ్ళ సర్పంచ్‌గా గడ్డం ముత్తమ్మ



**ఆత్మకూర్( యం), మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్ధ గడ్డం ముత్తమ్మ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా సంకల్పమని గ్రామ ప్రజలు నన్ను నమ్మి గెలిపించినందుకు గ్రామ శ్రేయస్సు కోసం ఎల్లవేళలా ప్రతి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని నాపై అభిమానంతో గెలిపించినందుకు కూరెళ్ళ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కల్వకుంట్ల సర్పంచ్ గా సింగపంగ లక్ష్మమ్మ ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం,కల్వకుంట్ల గ్రామం సర్పంచ్ మిత్ర పక్షాల అభ్యర్థి సింగపంగ లక్ష్మమ్మ ఎల్లయ్య ఘన విజయం సాధించారు. గురువారం జరిగిన గ్రామ పంచాయతీసర్పంచ్ఎన్నికల్లో తనసమీప ప్రత్యర్థి పై గెలుపొందారు. ఈ సందర్భంగా మిత్రపక్షాల నాయకులు బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని కచ్చితంగా నిలబెడతాననీ హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే మా లక్ష్యం. ఎవరైనా సమస్యతో వస్తే వెంటనే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. మిత్ర పక్షాల అభ్యర్థిగా ముందుకు వచ్చిన మాకు ఆదరించి గెలిపించనందుకు మిత్రపక్షాల నాయకులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కిస్టాపురం సర్పంచ్ గా మాలుగు శ్రీనివాస్ ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం కిస్టాపురం గ్రామం సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మాలుగు శ్రీను ఘన విజయం సాధించారు. గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి 143 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ సందర్భంగా గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తాగునీరు,గ్రామ రోడ్ల విస్తరణ, మరమ్మతులు,డ్రైనేజీ శాశ్వత పరిష్కారం నీటిపారుదల సమస్యల నిర్మూలనపై దృష్టి సాధిస్తున్నారు. పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిపాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు సౌకర్యాల పెంపు, వృద్ధులకు, పేదలకు సంక్షేమ సేవల విస్తరణ కార్యక్రమాలు చేపడతామన్నారు. మీరు నాపై ఉంచిన విశ్వాసం ఎంతో పెద్ద బాధ్యత పెంచింది అన్నారు. కిస్టాపురం అభివృద్ధి కోసం ప్రతి రోజూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి ఇంటికి సేవ అందించడం నా మాట, నా ధ్యేయం అన్నారు. గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతనకల్ మండల సర్పంచ్‌లు వీరే



**నూతనకల్,మేజర్ న్యూస్ః** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మొత్తం 17 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ 7,రెబల్ కాంగ్రెస్ (మిత్రపక్షాలు) 1, బిఆర్ఎస్ 8, సిపిఐ(ఎం)1 స్థానాలను కైవసం చేసుకున్నారు. మండల కేంద్రమైన నూతనకల్ గ్రామపంచాయతీ పీఠాన్ని మహేశ్వరం మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగాఎర్ర పహాడ్ గాడుదుల లింగరాజు యాదవ్ బిఆర్ఎస్,దిర్శనపల్లి పాండవుల లింగన్న కాంగ్రెస్,పెదనెమిల-సురకంటి లావణ్య మధు రెడ్డి బిఆర్ఎస్,బికుమల్ల రామ సహాయం మమత అనుపమ్ రెడ్డి కాంగ్రెస్, మాచినపల్లి గుగులోతు కోటేష్, బిఆర్ఎస్,లింగంపల్లి మాదాసు చిన్న వెంకన్న బీఆర్ఎస్,మిర్యాల అనంతుల శ్రీనివాస్ కాంగ్రెస్,చిల్పకుంట్ల అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య సిపిఐ (ఎం),దవెంకేపల్లి ఇమ్మడి జయకుమార్ కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థి), యడవల్లి జటంగి సరిత కృష్ణ యాదవ్ బిఆర్ఎస్, తాళ్ల సింగారం జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ కాంగ్రెస్, టీక్యా తండ లావుడ్య జ్యోతి సుధాకర్ బిఆర్ఎస్, బక్క హేమ్లా తండా గుగులోతు కృష్ణా నాయక్ కాంగ్రెస్, సోమ్లా తండ గుగులోతు దీప శంకర్ కాంగ్రెస్, అలుగునూరు కాస నరేందర్ బిఆర్ఎస్, కొత్త తండా బానోతు శ్రీను కాంగ్రెస్ లు విజయం సాధించి పంచాయతీ స్థానాలను కైవసం చేసుకున్నారు.

## చిన్న కాపర్తి లో డ్రైనేజ్ లో బ్యాలెట్ పేపర్లు

చిట్యాల,మేజర్ న్యూస్ః చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో రిగ్గింగ్ చేశారని ఓడిపోయిన అభ్యర్థి రుద్రారపు భిక్షపతి అన్నారు పోలింగ్ అనంతరం పోలింగ్ ఏజెంట్లను బయటికి పంపించి రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభమయ్యే లోపు బ్యాలెట్ బాక్స్ లో ఓపెన్ చేసి తనకు పడ్డ కత్తెర గుర్తులకు సంబంధించిన బ్యాలెట్లు చించి వేసి ఆ స్థానములో ఉంగరం గుర్తుపై ఓటు వేసి బాక్సుల్లో కలిపారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓట్లు వేసిన బ్యాలెట్ లను పోలింగ్ స్టేషన్కు వెనుక భాగంలో ఉన్న డ్రైనేజీ లో సుమారు 300 బ్యాలెట్ పేపర్లను పడవేసినట్లు ఆరోపించారు దీనిపై తమ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ఎన్నికను రద్దు అయ్యే విధంగా పోరాడుతామని తెలిపారు. సంఘటన స్థలాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరిశీలించి మాట్లాడుతూ అధికారం చేతిలో ఉంది కదా అని ప్రజాస్వామికంగా గెలిచేందుకు ప్రయత్నించిన అధికార పార్టీ నాయకులపై, అధికారులపై కలెక్టర్

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంగా పని చేయాలిఃఆర్డీవో కృష్ణారెడ్డి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మండలంలో 3వ విడత ఈ నెల 17న జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆర్డిఓ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం స్టేజ్ 2 ఎన్నికల అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. బ్యాలెట్ పేపర్ లో అందించడంలో ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రాథమిక వసతులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలుచోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగేలా, ఎలాం టి తప్పిదాలకు తావివ్వకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ జ్యోతి, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, సూపరింటెండెంట్ దయా కర్, ఎంఈఓ గోపాల్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ గా చిరుమర్తి ధర్మయ్య

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి ధర్మయ్య గెలుపొందడంతో కార్యకర్తలు ఆనందోత్సవాల మధ్య ప్రధాన కూడలిలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు . 12 వార్డులకు 12 కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందడంతో ప్రతి ఒక్కరిని అభినందించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత గ్రామమైన అలా గెలుపొందడం ద్వారా సర్పంచ్కు, వార్డు మెంబర్లకు. కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీగా మెజార్టీతో గెలిపించాలి: బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః ఈనెల 17వ తేదీన జరగనున్న మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మూటకొండూర్, గుండాల మండలాల్లో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. మొదటి విడతలో భాగంగా ఆలేరు నియోజక వర్గం లోని 6 మండలాల్లోని 150 గ్రామ పంచాయతీలకు గాను సుమారు 100కు పైగా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు గెలిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు అన్ని విధాలుగా ప్రజాపా లనను అందిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుం టున్నామని అన్నారు. ఇదే రకంగా సర్పంచ్లను పెద్ద ఎత్తున గెలిపించి తమకు మద్దతు పలికినందుకు ప్రజ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల పెద్ద ఎత్తున విజయం సాధిస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఎప్పుడు ప్రజలకు రుణపడి ఉంటామని వారికి అద్భుతమైన ప్రజాపాలన అందించేందుకు మరింతగా కృషి చేస్తామని అన్నారు.

## మిల్లర్లు లెవీని త్వరగా పూర్తి చేయాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** మిల్లర్ లు లేవీని త్వరిత గతిన పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మునుగోడు రైస్ మిల్లులో ధాన్యం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెవీని త్వరిత గతిన పూర్తి చేయడం లో నల్గొండ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి జరగాలన్నారు. మిల్లుకు దిగుమతి అయిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యే వరకు మిల్లులో సిబ్బంది అప్రమత్తత అవసరం అని సూచించారు.